## భక్తి భావం పెంపొందించుకోవాలి

● మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మహిషాసురమర్ధిని ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

అడవిదేవులపల్లి, మే 31: ప్రజలు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని మహిషాసురమర్ధిని అమ్మవారి జాతర సందర్భంగా శుక్రవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సన్మానించారు. ఆయన వెంట జడ్పీటీసీ కుర్ర సేవ్యానాయక్, ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్, డీసీఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, నాయకులు కొత్త మల్రెడ్డి, బండి వెంకటేశ్వర్లు, పేర్ల లింగయ్య, భీమానాయక్, కుర్ర ఫకీరానాయక్, కొండల్, ముత్యాలు, పెద్దింటి లింగయ్య, మహేశ్‌చారి, కలకొండ సత్యం, శ్రీను పాల్గొన్నారు.

## ఉద్యోగులు సమయ పాలన పాటించాలి

● దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు

తాసీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న ఆర్డీఓ శ్రీరాములు

కొండమల్లేపల్లి, మే 31: ఉద్యోగులు కచ్చితంగా సమయ పాలన పాటించాలని దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు సూచించారు. తాసీల్దార్ కార్యాలయంలో భూముల రిజిస్ట్రేషన్‌కు సంబంధించి రైతులకు వారసత్వంగా వచ్చిన భూములను రిజిస్ట్రేషన్ చేయడం లేదని, సిబ్బంది సమయ పాటించడం లేదని స్థానికులు, మీడియా ప్రతినిధులు ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లారు. దాంతో ఆయన స్పందించిన ఆర్డీఓ శుక్రవారం కార్యాలయన్ని సందర్శించి సిబ్బందితో పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులకు గురిచేయకుండా వారసత్వంగా వచ్చిన భూములను రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు. కాగా ఆర్డీఓ వచ్చిన సమయంలో స్థానిక తాసీల్దార్ కార్యాలయంలో లేకపోవడంతో ఫోన్‌చేసి అలస్యానికి గల కారణాలు తెలుసుకున్నారు.

## ముగిసిన హ్యాండ్ బాల్ శిక్షణ

నకిరేకల్ : ప్రతిభ కనబర్చిన హ్యాండ్ బాల్ క్రీడాకారులను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయులు వీరారెడ్డి, వ్యాయమ ఉపాధ్యాయులు పుల్లయ్య

నకిరేకల్, మే 31: మండలంలోని మంగళపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈ నెల 1 నుంచి నిర్వహిస్తున్న హ్యాండ్ బాల్ వేసవి శిక్షణా శిబిరం శుక్రవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి మంగళపల్లి జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం కర్ర వీరారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నెలరోజుల పాటు హ్యాండ్ బాల్ వేసవి శిక్షణా శిబిరాన్ని నిర్వహించిన వ్యాయామ ఉపాధ్యాయులు, హ్యాండ్ బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్యను అభినందించారు. అంతకుముందు శిక్షణా శిబిరంలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను అభినందించారు. ఉపాధ్యాయులు లగిశెట్టి సత్యనారా యణ, అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు ఉస్మాన్, నాగేందర్, లింగస్వామి, సైదులు పాల్గొన్నారు.

## ఘనంగా అనగాష్టమి వ్రతాలు

అనగాష్టమి వత్రాలు నిర్వహిస్తున్న భక్తులు.

మిర్యాలగూడ, మే 31: పట్టణంలోని రైల్వే కాలనీలో గల సాయి దత్త ఆశ్రమంలో శుక్రవారం శ్రీ అనగాష్టమి వ్రతాలను భక్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని సామూహిక వ్రతాలు నిర్వహించారు. చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు గుండా శ్రీనివాస్, గుడుగుంట నరేందర్, మట్టయ్య, సోమన్న, పందిరి సత్యనారాయణ, జగన్నాథరావు, జానకీరాముడు, రవికిరణ్, విక్రమ్, వెంకన్న, అంజిబాబు, అరుణ, భాగ్యలక్ష్మి, పద్మ, కల్యాణి, భవాని, శారద పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపోలో మజ్జిగ పంపిణీ

మిర్యాలగూడ ఆర్టీసీ డిపోలో మజ్జిగ, అల్పాహారం పంపిణీ చేస్తున్న వాసవీక్లబ్ గ్రేటర్ సభ్యులు

మిర్యాలగూడటౌన్,మే 31:మిర్యాలగూడ వాసవీక్లబ్ గ్రేటర్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్టీసీ డిపోలో శుక్రవారం పులిహోర,మజ్జిగ,పెరుగన్నం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న క్లబ్ రీజినల్ చైర్మన్ మిట్టపల్లి రమేశ్ మాట్లాడుతూ దాతల సహకారంతో ప్రత్యేక రోజుల్లో అన్నదానం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉమ్మడి జిల్లా గవర్నర్ రాచర్ల కమలాకర్ సూచనలతో డిపోలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐపీసీ మిర్యాల శత్రయ్య, వాసవీక్లబ్ గ్రేటర్ ప్రెసిడెంట్ రేపాల శ్రీనివాస్, సెక్రటరీ గుండా మల్లయ్య, కోశాధికారి గోనుగుంట్ల జనార్దన్, సభ్యులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

డాక్యుమెంట్స్ పోయినవి
గుడిపాటి గిరీష్‌చంద్ర S/o. గుడిపాటి అనురాధ, R/o. H.No.7-8-103 శ్రీనగర్ కాలనీ, పానగల్ రోడ్, నల్లగొండ టౌన్ మరియు జిల్లా, నాకు సంబంధించిన మిర్యాలగూడ టౌన్‌లోని శాంతినగర్ యందుగల ఇంటి నెం.14-104/4, డాక్యుమెంట్స్ నెం.181/1973 గల ఒరిజినల్ డాక్యుమెంట్స్ నేను నల్లగొండ టౌన్‌లోని ఫ్లై ఓవర్ నుండి ఆటోలో ప్రయాణిస్తుండగా పోయినవి దొరికినవారు సంప్ర||8897997220.
NLG-

WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-327724-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |


# క్రీడలు మానసిక వికాసానికి దోహదం

● ఎమ్మెల్సీ కోటిరెడ్డి

మదారిగూడెంలో పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

హాలియా, మే 31: క్రీడలు మానసిక వికాసానికి దోహదం చేస్తాయని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. మండలంలోని మదారిగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి గ్రామీణ కబడ్డీ పోటీలను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. నేటి జాతీయ స్థాయి క్రీడాకారులంతా ఒక్కప్పుడు గ్రామీణ స్థాయి నుంచి వచ్చిన వారేనని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సుమతిపురుషోత్తం, నిర్వాహకుడు ఆవుల చంద్రశేఖర్ బీజేపీ రాష్ట్ర నాయకులు రిక్కాల ఇంద్రసేనారెడ్డి, బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ అల్లి పెద్దిరాజు, మాజీ సర్పంచ్ కుందారపు సైదులు, పేరూరు ఆలయ చైర్మన్ రిక్కల కొండారెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఆవుల సైదులు, షేక్ మున్నా, బొమ్ము సైదులు తదితరులున్నారు.

## నిబద్ధతతో పనిచేసే ఉద్యోగులకు సమాజంలో గుర్తింపు

● కలెక్టర్ హరిచందన

డీఎంహెచ్ఓ దంపతులకు జ్ఞాపిక అందజేస్తున్న కలెక్టర్ హరిచందన

నీలగిరి, మే 31 : నిబద్ధతతో పని చేసే ఉ ద్యోగులకు సమాజంలో ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు. డీఎంహెచ్ డాక్టర్ కొండల్‌రావు ఉద్యోగ విరమణ సందర్భంగా శుక్రవారం స్థానిక లక్ష్మీగార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓను ఘనంగా సన్మానించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో ఉండాలని అకాంక్షించారు. డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీందర్‌నాయక్, వైద్య విధాన పరిషత్ రాష్ట్ర కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్ మాట్లాడుతూ కొండల్‌రావు మెడికల్ ఆఫీసర్‌గా వివిధ హోదాల్లో పనిచేసి మంచి గుర్తింపు పొందారన్నారు. స్నేహితులు, వివిధ జిల్లాల మిత్రులు, ప్రజాప్రతినిధులు కొండల్‌రావు దంపతులను శాలువాతో పూల బొకేలతో సన్మానించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ డీఎంహెచ్ఓ డా.కల్యాణ చక్రవర్తి, డీసీహెచ్ఎస్ డాక్టర్ మాతృనాయక్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పని చేయాలి

● మిర్యాలగూడ సర్వసభ్యసమావేశం ఎంపీపీ సరళ

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సరళ

మిర్యాలగూడటౌన్, మే 31: మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ నూకలసరళాహన్మంతరెడ్డి సూచించారు. మండల అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల్లో తాగునీరు,విద్య వసతులపై అధికారులు దృష్టి సారించాలని కోరారు. గ్రామాల్లో ప్రత్యేక అధికారులు నిర్లక్ష్యం చేయకుండా ప్రజలకు సేవలందించాలని అన్నారు. సమావేశంలో ఎంపీడీఓ శేషగిరి శర్మ, అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి

కొండమల్లేపల్లి, మే 31: గ్రామీణ ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కంబాలపల్లి ఆనంద్ అన్నారు. ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంపీడీఓ రాంరెడ్డికి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఆయన వెంట నాయకులు యాద య్య, బాల నారాయణ, మల్లయ్య, పాల్గొన్నారు.

**దామరచర్లలో ధర్నా**

దామరచర్ల : ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధిహామీ పథకంపై పథకం ప్రకారం బడ్జెట్‌లో నిధులు తగ్గిస్తూ పనిలో కఠిన నిబంధనలు పెట్టి పనులు చేయకుండా చేస్తుందన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి ప్రతాన్ని ఎంపీడీఓ శ్రీనివాసమూర్తికి0 అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఇల్లుట్ల సైదులు, గుడ్డు బాలసైదులు, పెంటమల్ల సుకన్య, హనుమంతు, మాలోతు వినోద్‌నాయక్, దయానంద్ పాల్గొన్నారు.

## కంఠమామహేశ్వరుడి ఆలయ వార్షికోత్సవం

కంఠమహేశ్వరస్వామి ఆలయం వద్ద రాశిబోనంతో వెళ్తున్న గౌడ కులస్తులు

కేతేపల్లి, మే 31 : మండలంలోని కొత్తపేట గ్రామంలో శుక్రవారం సాయంత్రం కంఠమహేశ్వరస్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దేవతామూర్తుల విగ్రహాలకు జలాభిషేకం చేసేందుకు డప్పు, చప్పుళ్లతో మహిళలు, పిల్లలు, సామూహికంగా మూసీ కుడి కాల్వ వెంట గల ఆలయం వద్దకు జలబిందెలతో బయల్దేరారు. ఆలయం వద్దకు చేరుకొని విగ్రహాలకు జలాభిషేకం నిర్వహించారు.అనంతరం ఆలయంలోని కంఠమహేశ్వరస్వామి సురమాంబదేవి, వనం ఎల్లమ్మ, వనం మైసమ్మ విగ్రహాలకు ప్రత్యేక పూజలు జరిపించారు.కార్యక్రమంలో వేదపండితుడు జెట్టి శ్రీనివాస్, గౌడ కులస్తులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి వేడుకలు షురూ

● పూజల్లో ఉమ్మడి జిల్లా దేవాదాయ శాఖ ఏసీ మహేందర్‌కుమార్

● నేడు హనుమాన్ జయంతి వేడుక

రామగిరి, మే 31: హనుమాన్ జయంతిని పురస్కరించుకుని నల్లగొండలోని తులసీనగర్‌లోని భక్తాంజనేయస్వామి ఆలయ వేడుకలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం సుప్రభాతం, యాగశాల ప్రవేశం, హోమం, విఘ్నేశ్వర పూజలు చేశారు. శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించనునానరు. ఈ వేడుకల్లో ఉమ్మడి జిల్లా దేవాదాయ ధర్మాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ మహేందర్‌కుమార్ హాజరై పూజలుచేశారు. వేడుకల్లో దేవాలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**నేడు హనుమాన్ జయంతి**

హాలియా, మే 31: హనుమాన్ జయంతిని శనివారం నేడు నిర్వహించనున్నట్లు సీతారామచంద్రస్వామి సహిత భక్తాంజనేయస్వామి ఆలయ కమిటీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఉదయం గణపతిపూజ, స్వస్తివాచనం, 108 కలశాలతో స్వామివారికి పంచామృత అభిషేకం,తమలపాకులతో అర్చన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 10.30 గంటలకు ఆలయ నిర్మాణ నమూనా చిత్ర ఆవిష్కరించనున్నట్లు వివరించారు. సాయంత్రం స్వామివారిని గ్రామ పురవీధుల్లో ఊరేగించడం ఉంటుందని ఆలయ అర్చకులు అబ్రపూడి రమణశర్మ, వెంకటాచార్యులు తెలిపారు.

తులసీనగర్‌లో హనుమాన్ జయంతి వేడుకల్లో పూజలు చేస్తున్న ఉమ్మడి జిల్లా ఏసీ మహేందర్‌కుమార్

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హాలియా, మే 31 : హాలియా ఫీడర్ 33 కేవీ లైన్ మరమ్మతు ఉన్నందునా శనివారం ఉదయం 7 నుంచి 10 గంటల వరకు ఇబ్రహిహింపేట 11 కేవీ ఫీడర్‌లో ఉన్న ఇబ్రహీంపేట, పాలెం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ బాలు నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గృహ, వాణిజ్య విద్యుత్ వినియోగదారులు, రైతులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

## నిత్య అగ్నిహోమంతో ఆరోగ్యంగా ప్రజలు

● పండిట్ శ్రీనివాస్‌గురూజీ

మిర్యాలగూడ, మే 31: అగ్నిహోత్రి హోమగుండం నిర్వహించడం వల్ల ప్రజలు ఆరోగ్యంగా, సంతోషంగా ఉంటారని పండిట్ శ్రీనివాస్‌గురూజీ అన్నారు. పట్టణంలోని బోధిధర్మ ఆయుర్వేద వైద్య పీఠం కార్యాలయంలో శుక్రవారం ఆయన నిత్య అగ్ని హోత్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుతం పట్టణంలో ప్రజలు యంత్రాలతో, దుమ్ము,ధూళి, కాలుష్యంతో ఇబ్బందులు పడుతుండడంతో 108 ఆవు పిడకలతో కిలో ఆవు నెయ్యితో నిత్య అగ్ని హోత్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు చేగొండి మురళీధర్, మాధవి, శ్రీజ, రాము, లింగా, విజయ్, మనోజ్, వాణి, రవి, జయ, కోటేశ్వరి, ప్రేమలత పాల్గొన్నారు.

## హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం : సీపీఎం

మాడ్గులపల్లి, మే 31: అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ ఆరోపించారు. మండలంలోని ఇసుకబావిగూడెంలో పార్టీ జెండాను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలను నెరవేరుస్తామని చెప్పి గద్దెనెక్కిన తరువాత అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. కార్యక్రమంలో వేములపల్లి వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని, నాయకులు కృష్ణారెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, ఏసోబు, భిక్షం, వనమ్మ, సరిత, రాములు, వెంకట్‌రెడ్డి, పర్వతాలు పాల్గొన్నారు.

## కారు పల్టీ

పల్టీ కొట్టిన కారు

నల్లగొండ సిటీ, మే 31: కనగల్ మండలం దొరెపల్లి సమీపంలోని ఏమిరెడ్డిగూడెం వద్ద శుక్రవారం కారు అదుపు తప్పి బోల్తా కొట్టింది.. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ఐదుగురు యువకులు కారులో వెళ్తుండగా అదుపు తప్పి పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా కొట్టింది. ఈప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వారికి ఎలాంటి ప్రమాదం జరుగలేదు. కారులో ప్రయాణిస్తున్న వారు దొరేపల్లి గ్రామానికి చెందిన వారుగా భావిస్తున్నారు. ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

## నడిరోడ్డుపై గుంత-

ఎన్‌జీ కొత్తపల్లి ఎక్స్‌రోడ్డు సమీపంలోని పెట్రోల్ బంక్ వద్ద నడిరోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న గుంత

శాలిగౌరారం, మే 31: మండలంలోని గురజాల-ఎన్‌జీ కొత్తపల్లి ఎక్స్‌రోడ్డు సమీపంలోని పెట్రోల్ బంక్ వద్ద పీఆర్ రోడ్డుపై రెండు గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారాయి. ప్రధానంగా రాత్రి వేళల్లో ప్రయాణం చేయాలంటే ప్రయాణికులు జంకుతున్నారు. అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. తాత్కాలికంగానైనా మరమ్మతులు చేపట్టి ప్రయాణం సాఫీగా సాగేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

## దుకాణాల ముందు ఎమ్మార్పీ ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలి

దేవరకొండలో విత్తన దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఏడీఏ శ్రీలక్ష్మి

దేవరకొండరూరల్(దేవరకొండ) : ప్రతి దుకాణం ముందు విత్తనాల ధరలను తెలియజేసే ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని ఏడీఏ శ్రీలక్ష్మి సూచించారు. వ్యవసాయ, పోలీసు శాఖలు సంయుక్తంగా 4 టాస్క్‌ఫోర్స్ బృందాలుగా ఏర్పడి మండలంలోని వివిధ ఫర్టిలైజర్ దుకాణాలను శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేశారు. పత్తి విత్తనాలు ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో అధికారులు పాండు, లక్పతి ,నాగేశ్వర్‌రావు, వెంకన్న, శ్రావణి, పోలీసు సిబ్బంది, ఎస్ఐలు శ్రీధర్, శోభన్‌బాబు, ప్రభాకర్ ,ఏఈఓలు మల్లేశ్,అభిలాష్ పాల్గొన్నారు.

**కృత్రిమ కొరత సృష్టిస్తే చట్ట రీత్యా చర్యలు**

**ఏడిఏ రామారావు, సీఐ రాజశేఖర్**

నకిరేకల్ : విత్తనాల కృత్రిమ కొరత సృష్టిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఏడీఏ రామారావు నాయక్, పట్టణ సీఐ రాజశేఖర్ డీలర్లను హెచ్చరించారు. నకిరేకల్ మండలం, పట్టణంలోని విత్తన దుకాణాల్లో వ్యవసాయ, పోలీస్ శాఖ శుక్రవారం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని సూచించారు. అనంతరం దుకాణాల్లో రిజిస్టర్లను పరిశీలించారు. కార్యక్రమంలో నకిరేకల్, కేతేపల్లి, కట్టంగూర్, చిట్యాల ఏఓ మహ్మద్ జానిమియా, పురుషోత్తం, శివకుమార్, గిరిప్రసాద్, కానిస్టేబుల్ రమేశ్, విత్తన డీలర్లు పాల్గొన్నారు.

చందంపేట : మండలంలోని పలు ఫర్టిలైజర్ దుకాణాలను ఏఓ లక్పతినాయక్ శుక్రవారం తనిఖీ చేశారు. ఏఈవోలు ప్రవీణ్, వనజ ఉన్నారు.

హాలియా :అనుముల మండలంలోని ఫర్టిలైజర్ దుకాణాలను ఇన్‌చార్జీ ఏడీఏ సందీప్ కుమార్, ఏఓ సరిత శుక్రవారం తనిఖీ చేశారు. స్టాక్ రికార్డులను పరిశీలించారు. అలాగే శ్రీనాథపురంలో గ్రామంలో పత్తి సేద్యంపై రైతులకు అవగాహన కల్పించారు.

## విద్యుదాఘాతంతో రైతుకు గాయాలు

● న్యాయం చేయాలని విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా

కొండమల్లేపల్లిలోని విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న రైతులు

కొండమల్లేపల్లి, మే 31: విద్యుదాఘాతంతో గాయాలైన రైతుకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గుర్రంపోడు మండలం మేకలవారిగూడెం గ్రామస్తులు శుక్రవారం మండలకేంద్రంలోని విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. గ్రామానికి చెందిన చెందిన టేకుల శ్రీను గురువారం ఉదయం 10.40 నిమిషాలకు కరెంట్ వైర్లు మరమ్మతు చేయడానికి ఎల్‌సీ తీసుకొని ట్రాన్స్‌ఫార్మర్‌పైకి ఎక్కాడు. శ్రీను ట్రాన్స్‌ఫార్మర్‌పైన ఉండగానే విద్యుత్ శాఖ సిబ్బంది ఎలాంటి సమాచారం లేకుండా శ్రీను తీసుకున్న ఎల్‌సీ రిటర్న్ చేశారు. దాంతో విద్యుత్ సరఫరా కావడంతో శ్రీనుకు షాక్ తగిలి స్తంభంపైనుంచి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. అతడిని హైదరాబాద్‌లోని ప్రైవేటు దవాఖానకు తరలించారు. కాగా శ్రీను కుటుంబానికి న్యాయం చేయాలని విద్యుత్ కార్యాలయానికి వస్తే ఆ సమయంలో విద్యుత్ ఇంజినీర్(డీఈ), అధికారులు అందుబాటులో లేకపోవడంతో ఆగ్రహించి రైతులు కార్యాలయం ఎదుట ధర్నా చేశారు.

అనంతరం గుర్రంపోడ్ ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు డీఈ విద్యాసాగర్‌కు ఫోన్ చేయగా విచారణ చేపట్టి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దుండిగళ్ల వెంకటేశ్వర్లు, గ్రామస్తులు ఉన్నారు.

## బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని ఎంపీడీఓకు వినతి

ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావుకు వినతిపత్రం అందజేస్తున్న కట్టంగూర్ గ్రామస్తులు

కట్టంగూర్, మే 31 : మండల కేంద్రంలోని నల్లగొండ బస్టాప్ వద్ద తాత్కాలిక బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామస్తుల శుక్రవారం ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రహదారిపై బస్టాప్ లేకపోవడంతో నల్లగొండ, నార్కట్‌పల్లి, హైదరాబాద్ వైపు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వృద్ధులు, చిన్నపిల్లలు ఎండ తీవ్రతను తట్టుకోలేకపోతున్నారని తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో మాజీ సర్పంచ్ దాసరి సంజయ్‌కుమార్, బొడ్డుపల్లి సత్యం, మహేశ్ ఉన్నారు.

## బీసీ జనగణన తరువాతనే ఎన్నికలు నిర్వహించాలి

● ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మట్టయ్య

మిర్యాలగూడ, మే 31: రాష్ట్రంలో ప్రభుత్వం బీసీ జనగణన చేపట్టిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిచాలని ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వస్కుల మట్టయ్య డిమాండ్ చేశారు.. మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను అమలు చేయాలని, ఆ తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలన్నారు. బీసీ జనగణన చేపట్టాలని బీఎల్ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జూన్ 11న నల్లగొండలో నిర్వహించే రౌండ్ టేబుల్ సమాశాన్ని జయప్రదం చేయాలన్నారు. పోతుగంటి కాశి, వస్కుల సైదమ్మ, జ్యోతి, చంద్రకళ, కిరణ్, భరత్, మోహన్, ఆశీర్వాదం, వీరన్న పాల్గొన్నారు.

## ఇన్‌చార్జి డీఎంహెచ్ఓగా డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి

నీలగిరి, మే 31. నల్లగొండ వైద్యారోగ్యశాఖ అధికారిగా డాక్టర్ కల్యాణ్ చక్రవర్తిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత డీఎంహెచ్ఓ డాక్టర్ కొండల్‌రావు ఉద్యోగ విరమణ చేశారు. దాంతో ఆయన స్థానంలో జిల్లా క్షయ నివారణ అధికారిగా పని చేస్తున్న డాక్టర్ కల్యాణ్ చక్రవర్తిని నియమించింది.

## చిత్రలేఖనం పోటీల్లో మిర్యాలగూడ విద్యార్థుల ప్రతిభ

మిర్యాలగూడటౌన్,మే 31 : కళాభారతి కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ వారు ఈనెల 30న తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్‌కోసం నిర్వహించిన డ్రాయింగ్ పోటీల్లో పట్టణానికి చెంది విజయ్ డ్రాయింగ్ క్లాసెస్ విద్యార్థులు డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డ్ అందుకున్నట్లు ఉపాధ్యాయిడు విజయ్ కుమార్ తెలిపారు. పోటీల్లో సుమారు 133 మంది కళాకారులు పాల్గొనగా 12మంది ఇనిస్టిట్యూట్ విద్యార్థులు బహుమతులు సాధించడం ఆనందంగా ఉందని అన్నారు. చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు యం.అనిల్, పి.ఆద్య, కె.శ్రేనిక్‌సాయి, ఆర్.జశ్వంత్, డి.అన్విత, కె.లిఖిత, పి.ఆద్య, టి.అక్షయ, జె.ఆద్య, ఆర్.హర్షిత, బి.ఉజ్వల, డి.మహదేవ్ వేసిన అంబేద్కర్ పోర్టెయిట్స్‌కు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖులు దైవజ్ఞశర్మ, సంగీతనాటక అకాడమీ సభ్యులు డాక్టర్ ఎస్పీ భారతి,ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు కొంకటి లక్ష్మీనారాయణ, నిర్వాహకులు సురేందర్ పాల్గొన్నారు.

అవార్డు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయుడు విజయ్‌కుమార్